ప్రకాశం జిల్లా తేది:04.03.2024

ఈ నెల 6న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి జిల్లా రాక దృష్ట్యా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ప్రకాశం జిల్లా కలెక్టర్ గారు, ఎస్పీ గారు మరియు SSG ఆఫీసర్

అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా ముఖ్యమంత్రి గారు పర్యటించే ప్రాంతాల్లో పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లు

శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండవ టన్నెల్ నిర్మాణం పూర్తయి దానిని జాతికి అంకితం చేయుటకు ఈ నెల 06న రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు రానున్న నేపథ్యంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.ఎస్.దినేష్ కుమార్ IAS గారు, ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు మరియు SSG ఆఫీసర్ ప్రసాద్ తో కలిసి పెద్ద దోర్నాల మండలం, కొత్తూరు గ్రామ సమీపంలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అక్కడ అన్ని భద్రతా ఏర్పాటులను స్వయంగా పరిశీలించారు.

దీనిలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి గారి హెలికాప్టరు దిగేందుకు ప్రత్యేకంగా నిర్మించిన హెలిప్యాడ్ ఏరియా వద్ద భద్రతా ఏర్పాట్లను, CM కాన్వాయ్ కి సంబంధించి మార్గమును, వీఐపీల వాహనాల రాక, సామాన్య ప్రజలు వచ్చు/వెళ్ళు మార్గాలను, వాహనాల ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పార్కింగ్ ఏరియా, పైలాన్ నిర్మాణ పనులను, టన్నెల్ సొరంగం ప్రాంతము, చుట్టూ ఉన్న పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి మిగిలిన ఏర్పాటులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బ్యారికేడ్ల ఏర్పాటు, బందోబస్తు మరియు భద్రత ఏర్పాటులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు తెలియచేసినారు.

హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లు, పైలాన్ పనులు, టన్నెల్ వద్ద అన్ని పనులు చక్కగా ఏర్పాటు చెయ్యాలని, అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది ఎలాంటి సమస్య రాకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ గారు ఆదేశించారు.

సీఎం గారి పర్యటన సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని, అధికారులు, ముఖ్య నాయకుల వాహనాలకు మరియు ఇతరుల వాహనాలనకు పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ఇతర శాఖల సమన్వయంతో అన్ని చర్యలు చేపట్టాలని, ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. అటవీ ప్రాంతం కాబట్టి ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియచేయాలని ప్రజలను కోరారు.

వారి వెంట మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా ఐఏఎస్, ASP (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, SSG డిఎస్పీ ప్రసాద్, మార్కాపురం డిఎస్పీ బాలసుందరరావు, ఎఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్, వై పాలెం వైఎస్సార్ సిపి ఇంఛార్జి తాటిపర్తి చంద్రశేఖర్, మార్కాపురం ట్రైనీ డీఎస్పీ, సీఐలు, ఆర్ఐలు,ఎస్సైలు మరియు ఇతర శాఖల అధికారులు ఉన్నారు.











meil



